# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 70   గుంటూరు, గురువారం   20 - 11 - 2025   పేజీలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం



అమరావతి, నవంబర్ 19: వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కాంలో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్ ప్రక్రియకు సర్కార్ అంగీకారం తెలిపింది. కీలక నిందితుడైన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ స్కాంలో చెవిరెడ్డి కుటుంబం కమిషన్లు, కిక్ బ్యాక్‌లు తీసుకుని భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ తేల్చింది. సిట్ దర్యాప్తు నివేదిక, విన్నపం మేరకు చెవిరెడ్డి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పేరిట ఉన్న ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. కెవీఎస్ ఇన్ ఫ్రా ఎండీగా ఉన్న చెవిరెడ్డి లక్ష్మీకాంతమ్మ అలియాస్ లక్ష్మి పేరిట ఆస్తులతో పాటు.. సీఎంఆర్ ఇన్ ఫ్రా పేరిట చెవిరెడ్డి మరో కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తులను అటాచ్‌మెంట్ చేయను న్నారు.మద్యం కుంభకోణం అక్రమాలతో చెవిరెడ్డి కుటుంబం రూ.63. 72 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో వెల్లడైంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆస్తుల విలువను కేవలం 8 కోట్ల 85 లక్షల 47 వేల 693గా తగ్గించారని సిట్ పేర్కొంది. రూ.54 కోట్ల 87 లక్షల 17 వేల 107 కంటే ఎక్కువ మొత్తాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని సిట్ అధికారులు తేల్చారు. చెవిరెడ్డి కుటుంబం రూ.54.87 కోట్లపైగా మొత్తాన్ని లెక్కల్లో చూపకుండా బ్లాక్ మనీగా మలచినట్లు గుర్తించింది. తిరుపతి జిల్లా చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్, తొట్టంబేడు జాయింట్ రిజిస్ట్రార్ల వద్ద రిజస్ట్రేషన్ చేసినట్లు బయటపడింది.

2లో

## ఖాతాల్లో డబ్బులు పడ్డాయ్.. చెక్ చేసుకున్నారా.

**చెన్నై, నవంబర్ 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించి 21వ విడత డబ్బులను ప్రధాని మోదీ విడుదల చేశారు. తమిళనాడు పర్యటనలో ఉన్న ప్రధాని.. డీబీటీ పద్ధతిలో లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఇప్పటి వరకు 20 విడతలుగా పీఎం కిసాన్ డబ్బులు వేసిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు 21 విడత నిధులను రైతుల ఖతాల్లోకి బదిలీ చేసింది.బుధవారం నాడు తమిళనాడులో కోయంబత్తూరులో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఈ పర్యటనలోనే పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారాయన. దేశ వ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకు పైగా నిధులు జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని.. వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలని రైతులను సూచించారు. అధిక రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూమి సారం దెబ్బతింటుందన్నారు. రైతులు సేంద్రీయ వ్యవసాయానికి మొగ్గు చూపాలన్నారు. సేంద్రీయ వ్యవసాయంతో భూసారం పెరగడంతో పాటు.. అన్ని రకాలుగా మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను సైతం ఎదుర్కునే అవకాశం ఉంటుందన్నారు ప్రధాని. దేశ రైతులు తృణ ధాన్యాలను పండించడంపై ఫోకస్ పెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు.రైతులకు అండగా నిలిచే ఉద్దేశంతో పంట పెట్టుబడి సాయం కింద ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. 2019లో ప్రారంభించిన ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 6 వేలు మూడు విడతల్లో రూ. 2 వేలు చొప్పున విడుదల చేస్తోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ. 3.70 లక్షల కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది కేంద్ర ప్రభుత్వం. ఇప్పుడు 21వ విడత నిధులను విడుదల చేశారు.



## నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు



ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది

## ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి ఖాయం

# పవన్ ఎంట్రీతో రాజకీయ ట్విస్ట్



**అమరావతి, నవంబర్ 19 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** బీహార్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ అగ్రనాయకత్వం ఇప్పుడు భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై పూర్తి దృష్టి పెట్టింది. త్వరలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ కసరత్తు వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో ఎన్డీఏ మిత్రపక్షాలకు అదనపు ప్రాతినిధ్యం కల్పించే దిశగా కసరత్తు జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌కు మరో కేబినెట్ బెర్తు దక్కే అవకాశం ప్రబలంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఏపీలోని టీడీపీ, జనసేన పార్టీలతో సమన్వయం పెంచుకునేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గంలో ఏపీ నుంచి టీడీపీకి చెందిన ఇద్దరు (ఒక కేబినెట్, ఒక సహాయ మంత్రి) మంత్రులు ఉండగా, బీజేపీకి ఒక్కరు మాత్రమే ఉన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ గతంలో మంత్రి పదవిని తిరస్కరించినా ఇప్పుడు పరిస్థితులు మారాయి. జనసేన నుంచి ఇద్దరు ఎంపీలు (మచిలీపట్నం బాలశౌరి, రాజంపేట వల్లభనేని బాలగంగాధర్) ఉండటంతో పవన్ ఇప్పుడు కేంద్ర మంత్రి పదవి స్వీకరించే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాల సమాచారం. దీంతో జనసేనకు తొలిసారిగా కేంద్ర కేబినెట్‌లో ప %తీమ్ఢ్%నిధ్యం లభించే అవకాశం కనిపిస్తోంది.అదే సమయంలో టీడీపీ కోటాలోనూ మరో బెర్తు కోసం లాబీయింగ్ జోరుగా సాగుతోంది. ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం లభించిన నేపథ్యంలో రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ నేతకు అవకాశం ఇవ్వాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కోవలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, హిందూపూరం ఎంపీ నిమ్మల కిష్టప్ప పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే రెడ్డి సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించేందుకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు కూడా పరిగణనలో ఉన్నట్లు సమాచారం.ప్రధాని మోదీ త్వరలో ఏపీ పర్యటనకు రానున్న నేపథ్యంలో చంద్రబాబు–పవన్‌లతో జరిగే చర్చలు కీలకంగా మారనున్నాయి. ఈ భేటీ అనంతరమే కేంద్ర కేబినెట్‌లో ఏపీ నుంచి ఎవరికి ఛాన్స్ దక్కుతుంది, రాష్ట్ర మంత్రివర్గంలో నాగబాబు ఎంట్రీతోపాటు బీసీ కోటాలో మరో బెర్తు వంటి మార్పులపై తుది నిర్ణయం రానుంది. మొత్తంగా ఏపీ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్‌కు సిద్ధంగా ఉండటం ఆసక్తికరంగా మారింది!

## ఏపీలో దివ్యాంగ విద్యార్థులకు పూర్తిగా ఫ్రీ..



దివ్యాంగుల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటాయి. వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టడంతో పాటుగా ఆర్థికంగా, ఆరోగ్య పరంగా వారికి అండగా ఉండేలా చర్యలు, పథకాలు అమలు చేస్తుంటాయి. ఈ క్రమంలోనే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అండగా ఉండేందుకు వారికి అవసరమైన

2లో

## చంద్రబాబు 'అన్‌స్టాపబుల్'..

### –ఆనంద్ మహీంద్రా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారన్న సంగతి తెలిసిందే. పరిశ్రమలు అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని.. రాష్ట్రమైనా, దేశమైనా ఆర్థికంగా పరిపుష్టం అవుతుందని ఆయన నమ్ముతారు. అందులో భాగంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలమైన విధానాలు రూపొందిస్తారు. కాలానుగణంగా ఆ విధానాల్లో మార్పులు చేయడంలో కూడా అందరికంటే ముందుంటారు. అయితే తాజాగా చంద్రబాబు పరిపాలనా దక్షతపై ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్ గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహింద్రా ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజన్‌కు తాను ఫిదా అయ్యాయని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) భాగస్వామ్య

2లో



## పుట్టపర్తిలో ప్రధాని.. సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల

పుట్టపర్తిలోని ప్రశాంత నిలయంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశాంత నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ తదితరులు హాజరయ్యారుఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ సత్య సాయి బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను

2లో



## నేను ఎప్పుడు పుట్టపర్తి వచ్చినా బాబా నన్ను 'బంగారూ' అని బాబా పిలిచినట్లుంటుంది

ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయమని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పుట్టపర్తికి వచ్చిన ప్రతిసారీ బాబా తనను బంగారూ అని పిలిచినట్లు అనిపిస్తుందని చెప్పారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారని అన్నారు.

2లో



## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

నెల్లూరు జిల్లా గూడూరు, పొదలకూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ల వద్ద రిజిస్ట్రరైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం ఆదేశించింది. చిత్తూరు జిల్లా పుత్తూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిందితుడు చెవిరెడ్డి కుటుంబం పేర్లతో రిజిస్ట్రేషన్ అయినట్లు సిట్ గుర్తించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని చెవిరెడ్డి కుటుంబం మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధారించింది. వెండోడులోని అరబిందో ఫార్మాకు కేవీఎస్ ఇన్‌ఫ్రా ద్వారా 263.28 ఎకరాల భూమి కొనుగోలు, అమ్మకంలో మోసం జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. తక్కువ సమయంలోనే భూమి విలువలను అసాధారణంగా పెంచి నల్లధనాన్ని తెల్లగా మార్చారని సిట్ నివేదించింది. ఈ లావాదేవీల ద్వారానే కేవీఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రూ.13.3 కోట్ల బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చారని తేల్చింది. మద్యం కుంభకోణం నుంచి కమిషన్లు, కిక్ బ్యాక్‌లతో చెవిరెడ్డి కుటుంబం భారీగా స్థిర, చర ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో బయటపడింది. అవినీతి నిరోధక చట్టం, క్రిమినల్ లా లోని పలు సెక్షన్ల ప్రకారం అటాచ్‌మెంట్‌కు అనుమతించాలని ప్రభుత్వాన్ని సిట్ కోరింది. ఆస్తుల అటాచ్‌మెంట్‌కు విజయవాడ కోర్టులో దరఖాస్తు చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు హోం శాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏపీలో దివ్యాంగ విద్యార్థులకు పూర్తిగా ఫ్రీ.. రూపాయి కట్టక్కర్లేదు

పరికరాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 6 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయసు గల మానసిక వైకల్యంతో బాధపడేవారు.. శారీరక వైకల్యంతో ఇబ్బందులు పడేవారు, వినికిడి లోపం, సెరిబ్రల్ పాల్సీ వంటి సమస్యలతో బాధపడే విద్యార్థులకు పరికరాలు ఇవ్వాలని నిర్ణయించింది. ప్రత్యేక శిబిరాలను నిర్వహించి వారికి వైకల్య నిర్ధరణ పరీక్షలు నిర్వహించి.. అనంతరం వారికి అవసరమైన పరికరాలు అందిస్తారు. అయితే ప్రస్తుతం దీనిని ఉమ్మడి కర్నూలు జిల్లాలో అమలు చేస్తున్నారు. కర్నూలు జిల్లా సమగ్ర శిక్షా, అలింకో సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపడుతున్నాయి. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. నవంబర్ 24వ తేదీ నుంచి నవంబర్ 29వ తేదీ వరకూ నంద్యాలలో ఈ శిబిరాలు నిర్వహిస్తారు. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకూ కర్నూలు జిల్లాలో శిబిరాల నిర్వహణ ఉంటుంది. ఈ ప్రత్యేక శిబిరాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు నిర్ధరణ పరీక్షలు నిర్వహిస్తారు. అయితే ఏ శిబిరాలను సంప్రదించాలనేది భవిత కేంద్రానికి వెళ్తే చెప్తారని అధికారులు తెలిపారు. ఇక ఈ ప్రత్యేక శిబిరాలకు వచ్చే విద్యార్థులకు, వారి సహాయకులకు రవాణా ఖర్చులు కూడా అందిస్తారు. అలాగే మధ్యాహ్న భోజనం ఖర్చులు కూడా చెల్లిస్తారు. అయితే ప్రత్యేక శిబిరాలకు వచ్చే దివ్యాంగ విద్యార్థులు తమ వెంట ఏడీఐపీ ఫాం, సదరం సర్టిఫికేట్ జిరాక్స్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పీహెచ్‌సీ డాక్టర్ సర్టిఫికేట్, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, యూనిక్ డిజబిలిటీ ఐడెంటిటీ కార్డు వెంట తెచ్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ధ్రువపత్రాలను స్కాన్ చేసిన అనంతరం.. ప్రత్యేక శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన వాట్సాప్ నంబరుకు పంపించాల్సి ఉంటుంది. అలాగే విద్యార్థి ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఇందుకోసం ఆ మొబైల్ నంబర్ ఉన్న ఫోన్ వెంట తెచ్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## చంద్రబాబు 'అన్‌స్టాపబుల్'.. ఆనంద్ మహీంద్రా

సదస్సులో.. సీఎం చంద్రబాబు ప్రసంగించిన ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. అందులో ఆయన పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి రూపొందించిన విధానాలను వివరించారు. ఏ సంస్థ అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంటే.. ఆటోమేటిక్‌గా ఎస్క్రో ఖాతా ఓపెన్ అవుతుందని చెప్పారు. ప్రోత్సాహకాల విడుదలపై ఆలస్యం కాకుండా.. అందులో రాయితీలు పడిపోతాయని తెలిపారు. బ్యాంక్ నుంచి నేరుగా నిధులు వెళ్లే విధానం ఉండటం వల్ల.. వ్యాపార వేత్తలు ఎవరినీ కలిసి మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. అంతేకాకుండా సావరిన్ గ్యారంటీ కూడా ఇస్తామని వీడియోలో చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలను పెట్టుబడిదారులు స్వాగతించారు. ఈ వీడియోను ఆనందర్ మహీంద్రా రీపోస్ట్ చేశారు. "ఈ వ్యక్తి.. ప్రకృతిలాంటి ఆపలేని శక్తి. ఆయనకు ఉన్న విజన్, అభివృద్ధి చేయాలనే కసి గురించి మాత్రమే.. దశాబ్దాలుగా నేను ఆయన్ను ప్రేరణగా తీసుకోలేదు. దాంతో పాటు విధానాల్లో కొత్తదనాన్ని తీసుకురావాలన్న ఆయన తపనతో కూడా ప్రేరణ పొందుతున్నాను. ఆయన తన స్థాయి మాత్రమే కాదు.. చుట్టూ ఉన్న వారందరి స్థాయిని పెంచుతారు" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఆనంద్ మహీంద్రా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు కాగా, ఇటీవల జరిగిన విశాఖ సీఐఐ సదస్సు సుపర్ హిట్ అయిందని.. సీఎం చంద్రబాబు అన్నారు. సీఐఐ సదస్సులో మొత్తం 613 ఒప్పందాలు జరిగినట్లు తెలిపారు. వీటి ద్వారా రాష్ట్రానికి రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా 16 లక్షల మందికిపైగా ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో 5,587 మంది పాల్గొన్నారన్న చంద్రబాబు.. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే రూ. 20 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు.

## పుట్టపర్తిలో ప్రధాని.. సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల

ఆవిష్కరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు సత్య సాయితో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి విశ్వసించారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారుఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు వెళతారు అక్కడ ఆయన దక్షిణ భారత సహజ వ్యవసాయ శిఖరాగ్ర సమావేశం-2025ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో, దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా విలువైన పీఎం-కిసాన్ 21వ విడతను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అనంతరం ఆ కార్యక్రమంలో ప్రధాని ప్రసంగిస్తారు.

## నేను ఎప్పుడు పుట్టపర్తి వచ్చినా బాబా నన్ను 'బంగారూ' అని బాబా పిలిచినట్లుంటుంది

శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. బాబా శతజయంతి కేవలం ఓ వేడుక కాదని, ఇది లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణమని అన్నారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చారిత్రాత్మక శతాబ్ది ఉత్సవాల నిర్వాహకులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని చెప్పారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవా 2025-26 రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ రైతులతో కలిసి భోజనం చేసిన అనంతరం ఆయన నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు ల వర్చ్యువల్ ప్రశాంగాలను ఎల్ఈడి స్క్రీన్ పై వీక్షించారు . అనంతరం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కింద తాడికొండ నియోజకవర్గంలో 26,405 మంది రైతులకుగాను మంజురైన 18 కోట్ల 23లక్షల 25వేల రూపాయల చెక్కును, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు,రైతులతో కలిసి విడుదల చేశారుచ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మాచర్ల నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కందుల విజయ్ నియామకం



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులివెల మాణిక్యం. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఎన్నికలలో భాగంగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గం టిడిపి పార్టీ సెల్ అధ్యక్షులుగా దుర్గి మండలానికి చెందిన కందుల విజయ్ నియమించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గం పరిధిలోని ఎస్సి సీనియర్ నాయకులతో సమన్వాయం చేసుకొని ఎస్సీలను పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని విజయ్ కి సూచించారు. నూతనంగా ఎన్నికైన విజయం నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి నా ఎన్నికకు సహకరించిన నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు ఎస్సీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారిలో చైతన్యం నింపి టిడిపి పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని కృషి చేస్తానని అన్నారు.

## దాతృత్వం లో వారికి వారే సాటి అదే మేడపాటి



బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 19 తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్ర పురం గ్రామం మేడపాటి సుబ్బారెడ్డి అలియాస్ గుమస్తా సుబ్బారెడ్డి వారి కుటుంబం దాతృత్వం లో ముందు ఉండి అనేక సేవా కార్యక్రమం లు నిర్వహించడం విశేషం. స్వర్గీయ సుబ్బారెడ్డి ఆ రోజులలో గ్రామస్థులకు తలలో నాలుకలా ఉంటూ అనేక విషయంలలో సాయంగా ఉండేవారు. ప్రస్తుతం వారి పెద్ద కుమారుడు వెంకట నారాయణ రెడ్డి రాజమండ్రి లో నివాసం ఉంటున్నా బలభద్రపురం లో సేవానిరతి తో వెలసిన కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ వారి సేవా కార్యక్రమం లకు తన వంతు సహకారం అందిస్తూ స్వర్గీయ సుబ్బారెడ్డి వారి పేరు గ్రామంలో నిలబెడుతున్నారు. కె అర్ కె ట్రస్ట్ ముఖ్య కార్యక్రమం నిత్య అన్నదానం కు సంవత్సరం లో అనేక రోజులు సహాయం చేస్తూ ఎందరికో ఆకలి తీరుస్తున్నారు. ముఖ్యం గా వారి కుటుంబం లో జరిగే ఏ కార్యక్రమం నకు ఐనా ముందు ఇక్కడి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం జరుగవలసిందే. ఈ రోజు నారాయణ రెడ్డి వారి కుమారుడు సుభాష్ రెడ్డి భార్య నిహారిక పుట్టినరోజు సందర్భంగా కె ఆర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు పూటలా అన్నదానం జరిపించారు. ఈ అన్నదానం లో పాల్గొన్న వృద్ధులు ఆకలి తీర్చుకొని అన్నదాత సుఖీభవ అని నిహారిక ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎదుటి వారి ఆకలి తీర్చాలి అనేది మనసులోంచి వచ్చే ఆలోచన. అది అందరికి ఉండదు. కానీ నిరంతరం ఆకలితో ఉన్నవారి కోసం ఆలోచించే నారాయణ రెడ్డి అన్నయ్య మా ట్రస్ట్ కు ఎంతో సహాయకారి ఉంటూ మాకు ధైర్యం గా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన పామిరెడ్డి నాగేశ్వరరెడ్డి.!!



పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 19 రిపోర్టర్ సి. రాము: అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పామిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు గాను పార్టీకి సేవ చేసే భాగ్యం లభించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలియజేశారు.

## బాలల హక్కులు కాపాడుదాం గుడ్ షెఫర్డ్





కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : బాలల వారోత్సవాల్లో భాగంగా గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో బాలల హక్కుల గురించి అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1989 లో బాలలకు ఐక్యరాజ్యసమితి ముఖ్యమైన హక్కులు కల్పించిందని వాటిలో 54 ఆర్టికల్స్ ను మూడు భాగాలు గా విభజించిందని అన్ని కలిపి నాలుగు ముఖ్యమైన హక్కులు ఇచ్చిందన్నారు. అందులో జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధిహక్కు, భాగస్వామ్యం హక్కు, ఉన్నాయని తెలిపారు . సిస్టర్ డియానా మాట్లాడుతూ పిల్లలు హక్కులతో పాటు బాధ్యత కూడా తెలుసుకోవాలన్నారు మీ జీవితం మీ చేతిలోనే ఉంది అన్నారు. నూతక్కి దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మికులు, ఉన్నట్లయితే మరియు బాల్యవివాహాలు జరిగినట్లయితే పిల్లలు పనిలో ఉన్నట్లయితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా పిల్లలు హక్కులు ఇంట్లో, బడిలో, గ్రౌండ్లో ఉన్నప్పుడే రక్షణ ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. వెంకటరమణ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం మరియు పిల్లల సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో సిస్టర్ స్మిత, పవన్, మరియమ్మ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనపర్తి బాయ్స్ హైస్కూల్ లో మెగా జాబ్ మేళా



**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 19** నవంబర్ 23వ తేదీన అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో జరగబోయే "మెగా జాబ్ మేళా" ను నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలిఅని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి తెలిపారు.

అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా తో మాట్లాడుతూ

అనపర్తి నియోజకవర్గం పరిధిలో మెగా జాబ్ మేళా ను అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో నవంబర్ 23వ తేదీ ఆదివారం నిర్వహించడం జరుగుతుంది. వికాస ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతోంది.దాదాపుగా 20,000 వేకెన్సీస్ కి సంబంధించి ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతోంది. ముఖ్యంగా ఉదయం 8 గంటల నుంచి అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో ఈ కార్యక్రమం మొదలై, సాయంత్రం వరకు జరుగుతుంది.అదే రోజున ఆఫర్ లెటర్స్ కూడా ఎవరైతే ఎంపికైన వారున్నారో వారందరికీ ఇవ్వటం జరుగుతుంది.

ప్రధానంగా దాదాపుగా పెద్ద పెద్ద కంపెనీలు 35 కంపెనీలు దీనిలో భాగస్వామ్యం వహిస్తా ఉన్నాయి.పీపుల్ టెక్ గాని,సదర్ ల్యాండ్ కానీ,ఇసుజి, టాటా ఎలక్ట్రానిక్స్ గాని,హెూండాయ్ , అలాగే యాక్సిస్ బ్యాంకు , డెక్కన్ ఫార్మా వంటి ప్రముఖమైన కంపెనీలు దీనిలో పాటిస్పేట్ చేస్తా ఉన్నాయి . ఈరోజు నుంచి కూడా అనపర్తిలో ఏదైతే మా కార్యాలయం ఉందో ఆ కార్యాలయంలో కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. తప్పనిసరిగా ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరతా ఉన్నాను.అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుంది తప్పనిసరిగా అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏదైతే ప్రభుత్వం ఇవాళ చంద్రబాబు నాయుడు కాని,లోకేష్ గాని ఎన్నికల ముందు నిరుద్యోగులకని ఆ రోజు ప్రామిస్ చేశారో ఆ ప్రామిస్ కి అనుగుణంగా ఇవాళ అన్ని రకాలుగా ఉన్న అవకాశాలు అన్నిటిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తావున్నాము. దానిలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతా ఉంది. పెద్ద ఎత్తున జరిగే ఈ మెగా జాబ్ మేళాని అందరూ తమ తమ అర్హతలను బట్టి ఉద్యోగాలను సాధించుకునే దిశగా ప్రయత్నం చేస్తారని, మీ అందరి ప్రయత్నానికి మా అందరి మద్దతు ఉంటుందని, తప్పనిసరిగా అందరికీ మా సహకారంతో మీరందరూ మీ ఉద్యోగాలని సాధించాలని విజ్ఞప్తి చేసుకుంటూ, తప్పనిసరిగా నవంబర్ 23వ తేదీ ఆదివారం నాడు ఉదయం 8 గంటల నుంచి అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరుగుతోంది ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** రైతు జీవితానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ%–%పీఎం కిసాన్' పథకాలు వేలాది కుటుంబాలకు వరంగా మారాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మార్కెట్ యార్డ్‌లో అన్నదాత సుఖీభవ%–%పీఎం కిసాన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులతో ముచ్చటించారు.

రైతే రాజు నినాదం నిజం చేస్తున్న కూటమి సర్కార్

చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన అన్నదాత సుఖీభవ పథకం రైతు జీవితానికి నిజమైన అండ అని గత ప్రభుత్వం చేసినట్లుగా కేవలం పేరుకు భరోసాలు ఇవ్వకుండా, నేరుగా రైతు చేతికి సాయం అందించడమే మా ధ్యేయం" అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.రైతే రాజు నినాదాన్ని కూటమి సర్కార్ నిజం చేస్తుందన్నారు.

రైతులకు మినీ ట్రాక్టర్ అందజేత

సబ్సిడీపై రైతుకు మినీ ట్రాక్టర్ అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా ట్రాక్టర్ నడిపారు.జొన్నతాలి గ్రామానికి చెందిన రైతు జాంద్రజుపల్లి యేసునాదం కి మినీ ట్రాక్టర్ ను సబ్సిడీలో అందించినట్లు తెలిపారు.రూ.5,24,879 విలువ కలిగిన ట్రాక్టర్ ను, రూ. 2,45,000 సబ్సిడీని ప్రభుత్వం అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు.మొక్కజొన్న పంటకు మద్దతు ధర ఉందని, రైతులు అధైర్య పడకుండా సాగు చేయాలన్నారు.

రైతు బాగుంటేనే దేశం... నియోజకవర్గంలో 37,861 మంది రైతులకు గాను, రూ.25.83 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా లబ్ది జరిగిందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్నదాత సుఖీభవబిపీఎం కిసాన్ పథకం ఇవ్వటం జరిగిందని, ప్రభుత్వం ఎంతో పవిత్రంగా బాధ్యతగా ఈ ప్రోగ్రాం చేస్తుందని తెలిపారు.రైతుల కష్టాలు కొంతైనా తీర్చేందుకు రైతులకు చెదోడు వాదోడుగా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని అందువల్లే రూ.100 కోట్ల విలువ చేసే పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చొరవ చూపారని ఎమ్మెల్యే ఏలూరికి తెలిపారు. ఇంకా మిగిలిన కొంత పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గోడౌన్ లలో ఖాళీ లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు దిశగా అడుగులు... రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ పంటకు బంగారు భవిష్యత్తు ఉంటుందని... అందుకు మార్టూరు, బల్లికురవ మండలాలు ఈ పంటకు అనుకులంగా ఉన్నాయన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మార్టూరు మండలానికి ఆయిల్ ఫామ్ పంటకు ప్రోత్సహకం ఇచ్చేలా అనుమతులు ఇచ్చిందన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కలు ఇవ్వటంతో పాటు,90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇవ్వటం,50 శాతం ట్రాక్టర్ సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, వ్యవసాయ అధికారులు రికార్డ్ చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.రైతు ఒక్కరు కూడా నష్టపోకుండా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, మార్క్ఫెడ్ డిఎం కరుణ శ్రీ, ఏడీఏలు సుదర్శన్ రావు, ప్రవీణ , ఎంఆర్ఓ ప్రశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఆఫీసర్ హనుమంతు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ చైర్మన్ హనుమంతరావు దాసరి, నాయకులు ఆదినారాయణ రజాక్ జనార్ధన్, ఫారుక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఓర్వకల్లు, నవంబరు 19 : రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, వారికోసమే సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నట్లు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లులోని పొదుపు ఐక్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత చెక్కులను విడుదల చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం కేక్ కట్ చేసి రైతులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం, కల్లూరు మండలాలకు చెందిన 27,378 రైతులకు రూ.22,02 కోట్లు రెండో విడత అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను విడుదల చేశామన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్నచూపు చూసిందని విమర్శించారు. తాము రైతు సంక్షేమమే ధ్యేయంగా అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌పథకాల్లో భాగంగా రైతులు నష్టపోకూడదన్న లక్ష్యంతో అన్నదాత సుఖీభవ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పంట సాగు పెట్టుబడికి రైతులు ఇబ్బందులు పడకుండా రూ.20వేలు ఇవ్వడం హర్షణీయమన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తా....

## కాపవరం శివాలయం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

## అన్న సమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం..





**గోకవరం నవంబర్ 19 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కోరుకొండ మండలం కాపవరం గ్రామం అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి, శివాలయం ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు బాణాసంచా కాల్పులతో, పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా అన్నాదమ్ముల్లాగా కలిసికట్టుగా జీవించాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తూ ఉంటానని తెలిపారు. రంపచోడవరం, రాజానగరం, జగ్గంపేట మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు కోట్లాది రూపాయలు సొంత నిధులు ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాపవరం సర్పంచ్ జాజుల రాము, ఎంపీటీసీ సభ్యుడు కలచర్ల నాగు, చిన్నారావు, వెంకటేశ్వర్లు, పెద్దకాపు, కటకం చలం, దుర్గాచారి, సలాది వెంకటేశ్వరరావు, జాజుల తాతారావు, ఐళ్ల దుర్గారావు, శీలం దుర్గారావు, హరిబాబు, బాను, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, బత్తిన వీరాంజనేయులు, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దేశాల నరేష్, తాటికొండ సురేష్, నందూరి దుర్గారావు, కాకర దుర్గారావు మందపాటి సతీష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు...

# టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం


విశాఖపట్నం జిల్లాలో త్రుటిలో రైలు ప్రమాదం తప్పింది. పెందుర్తి వద్ద టాటానగర్ ఎక్స్ ప్రెస్ రైలుకు ప్రమాదం తప్పింది. పెందుర్తి వద్ద రైల్వే పనులు జరుగుతున్నాయి. అయితే బుధవారం ఓ కరెంట్ స్తంభం ఒరిగి.. పక్కనే ఉన్న ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ తీగలపై పడింది. ఈ ప్రమాదంలో అక్కడ డ్యూటీలో ఉన్న ఇద్దరు ఉద్యోగులు, మరో వ్యక్తి గాయపడ్డారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో అటుగా టాటానగర్ ఎక్స్ ప్రెస్ రైలు వచ్చింది. ప్రమాదంలో ఉద్యోగులు గాయపడి ఉండటం, విద్యుత్ స్తంభం ఒరిగి ఉండటం, అలాగే విద్యుత్ తీగలు నేలపై పడి ఉండటం రైలులోని లోకో పైలట్ గుర్తించాడు.

వెంటనే అప్రమత్తమై చాకచక్యంగా వ్యవహరించి టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.మరోవైపు లోకోపైలట్ వెంటనే అలర్ట్ కాకపోయి ఉంటే పెను ప్రమాదం జరిగేదని రైలు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని రైల్వే సిబ్బంది సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన ముగ్గురిలో ఓ వ్యక్తి పరిస్థితి విషయంగా ఉన్నట్లు సమాచారం.

మరోవైపు ఆనందపురం– పెందుర్తి జాతీయ రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం ఉదయం రోడ్డుపై ఆగిఉన్న లారీని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాద ఘటనలో కూరగాయలు అమ్మే ఓ మహిళ చనిపోయింది. ఆనందపురం మండలం ముచ్చర్లకు చెందిన లక్ష్మి అనే మహిళకూరగాయలు అమ్ముతూ జీవిస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం ఉదయమే ఆనందపురం మార్కెట్‌లో లక్ష్మి కూరగాయలు కొనుగోలు చేశారు. అనంతరం తమ ఊరికి చెందిన అప్పలరాజు ఆటోలో ఊరికి బయల్దేరారు. అయితే ఆటోలో ఆనందపురం–పెందుర్తి జాతీయ రహదారిపై వెళ్తున్న సమయంలో రోడ్డుపై ఉన్న లారీని ఆటో బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో లక్ష్మి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆటో డ్రైవర్ అప్పలరాజు తీవ్రంగా గాయపడ్డారు.

మరోవైపు ప్రమాదం గురించి స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని.. విశాఖలోని ఓ ఆస్పత్రికి తరలించారు. లక్ష్మి మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.

# సినిమా




## ఇదెక్కడి ట్విస్టు సామీ.

బిగ్ బాస్ సీజన్ చివరి దశకు చేరుకుంది. మరో మూడు నాలుగు వారాల్లో ఈ సీజన్ ముగియనుంది. మరోవైపు ఇప్పుడు హౌస్ లో ఎమోషనల్ మూమెంట్స్ ప్రేక్షకులను హత్తుకుంటున్నాయి. ఫ్యామిలీ వీక్ లో భాగంగా తమ ఇంట్లో వారిని చూసి ఎమోషనల్ అవుతున్నారు. ప్రతి లెవల్లో జనాలను ఎంటర్టైన్ చేస్తూ.. ఎమోషనల్ చేస్తూ సాగుతుంది. ముఖ్యంగా ఈవారం రీతూ, డీమాన్ ఇద్దరి మధ్య ఫైట్.. సంజన ఫ్యామిలీ ఎంట్రీ.. ఇలా ఎన్నో ఇంట్రెస్టింగ్ క్షణాలు చూస్తూ అడియన్స్ సైతం ఎంజాయ్ చేస్తున్నారు. ఇదెలా ఉంటే.. అటు ఎలిమినేషన్ సమయం కూడా దగ్గరపడింది. ఈ వారం ఎవరు ఎలిమినేటర్ కాబోతున్నారనే సస్పెన్స్ కూడా నెలకొంది.బిగ్ బాస్ సీజన్ 9.. ముందు నుంచి తనూజకు ఫేవర్ చేస్తున్నారనే ప్రచారం నడుస్తుంది. ఆమె తప్పు చేసినా హోస్ట్ నాగార్జున, బిగ్ బాస్ సైతం ఆమెను ఒక్క మాట అనకపోవడం.. తనూజను ఎదురిస్తే ఇక ఆ కంటెస్టెంట్ పని అంతే అంటూ నెట్టింట మీమ్స్, ట్రోల్ జరుగుతున్నాయి. ఇక 11వ వారంలో కెప్టెన్ తనూజకే నామినేషన్ పవర్ ఇచ్చి. ఆమెకు నచ్చిన కంటెస్టెంట్స్ కు 1, 2 టోకెన్స్ ఇచ్చారు.ఈ వారం ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్ పడాల, డీమాన్ పవన్, భరణి, దివ్య నిఖిత, సంజన నామినేషన్లలో ఉన్నారు. సోషల్ మీడియా ఓటింగ్ ప్రకారం అత్యధిక ఓటింగ్ తో కళ్యాణ్ టాప్ ప్లేస్ లో దూసుకుపోతున్నాడు. ఆ తర్వాత ఇమ్మాన్యుయేల్, భరణికి సైతం మంచి ఓటింగ్ వస్తుంది. కానీ డీమాన్ పవన్, దివ్య నిఖిత , సంజన డేంజర్ జోన్ లో ఉన్నట్లు సమాచారం. పదివారాల తర్వాత నామినేషన్లలోకి వచ్చిన ఇమ్మాన్యుయేల్ కు మంచి ఓటింగ్ వస్తుంది. ఈ వారం కళ్యాణ్ పడాల, భరణి, ఇమ్మాన్యుయేల్ ఇప్పటికే సేఫ్ అయినట్లు తెలుస్తోంది.

కానీ ఇప్పుడు సంజన, డీమాన్, దివ్య మాత్రం డేంజర్ జోన్ లో ఉన్నారు. నిజానికి దివ్య గత వారమే ఎలిమినేటర్ కావాల్సి ఉండగా.. ఆమెను సేవ్ చేసి గౌరవ్ ను బయటకు పంపించారు. భరణితో బాండింగ్ కోసం తనూజను టార్గెట్ చేయడమే ఆమె ఆటకు మైనస్ అయ్యింది. దీంతో ఆమెకు గత మూడు నాలుగు వారాలకు దారుణమైన ఓటింగ్ వస్తుంది. అయినప్పటికీ ఆమె సేవ్ అవుతూ వస్తుంది. అయితే ఇప్పుడు కూడా ఆమె సేవ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ దివ్య సేవ్ అయితే సంజన, డీమాన్ మాత్రమే డేంజర్ జోన్ లో ఉంటారు. వీరిద్దరిలో డీమాన్ స్ట్రాంగ్ కంటెస్టెంట్ కానీ.. గేమ్ ను మలుపు తిప్పేందుకు అతడిని బయటకు పంపిన చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. డీమాన్ సేవ్ అయితే సంజన ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ వారం ఎవరు ఎలిమినేట్ కానున్నారో తెలియాలంటే శనివారం వరకు వెయిట్ చేయాల్సిందే.





## రోజూ గుప్పెడు పిస్తా తింటే డాక్టర్‌తో పనే లేదు!

పిస్తాలోని మోనో, పాలి అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాల్లోని వాపులను దూరం చేస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

జీర్ణక్రియ, బరువు తగ్గడం:

ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తిని పెంచి, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

ఫైబర్, ప్రోటీన్ కలయిక వల్ల పొట్ట నిండిన అనుభూతి ఎక్కువసేపు ఉంటుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

రోజువారీ స్నాక్స్‌లో భాగంగా పిస్తాలు తీసుకోవడం వల్ల అధిక కేలరీలు తీసుకోకుండా ఉంటారు.

కంటి ఆరోగ్యం:

పిస్తాలో ఉండే లుటీన్, జియాజాంతిన్ సమ్మేళనాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచి, రెటీనాను సంరక్షిస్తాయి.

ఇవి ముఖ్యంగా శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. ఇది వయసు పెరుగుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు

%పిస్తాకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే, ఇది తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు.

పిండి పదార్థాలతో పాటు పిస్తా తింటే, ఆ పిండి పదార్థాల నుంచి విడుదలయ్యే చక్కెరను నియంత్రించడంలో పిస్తా సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది.

రోగనిరోధక శక్తి, చర్మ సౌందర్యం:

పిస్తాలో ఉండే విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కూడా దోహదపడుతుంది.

విటమిన్ %దీ%6 (పైరిడాక్సిన్) రక్త కణాల తయారీలో, శరీరంలోని జీవక్రియలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

చిన్న చిట్కా: రోజుకు సుమారు 30 గ్రాములు (గుప్పెడు) పిస్తాలను తినడం వల్ల మీరు ఈ అన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వాటిని ఉప్పు లేకుండా, సహజ రూపంలో తీసుకోవడం ఉత్తమం.

గమనిక: ఈ వార్త పిస్తాలలో ఉండే పోషకాలు, వాటి సాధారణ ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేస్తుంది. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేదా దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సలహా కోసం డాక్టర్‌ను సంప్రదించడం తప్పనిసరి.



## ఇక కేఫ్‌తో పని లేదు..

భారతదేశంలో టీ ప్రియులకు కొరత లేదు. సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు దీన్ని ఇష్టపడుతారు. ఇక వర్షాకాలం, శీతాకాలంలో వస్తే ప్రతి ఒక్కరికి వేడి వేడి పొగలు కక్కే టీ కావాల్సిందే.. ప్రస్తుతం మార్కెట్‌లో రకరకాల టీలు అందుబాటులో ఉన్నాయ్.. అలాంటి ఒకటే ఈ తందూరి టీ కూడా. ఇది కొద్దిగా కాస్టీగా ఉన్న సూపర్ టేస్ట్ ఉంది. ఒక ఫ్యామిలీ మొత్తం కేఫ్‌కు వెళ్లి టీ తాగాలంటే కష్టం. కాబట్టి దుఖానానికి వెళ్ల కుండా ఇంట్లోనే మట్టి వాసనతో మైమరిపించే తందూరి టీ ఎలా తయారు చేసుకోవాలి ఇక్కడ తెలుసుకోండి.ముందుగా ఒక పాత్రలో నీళ్ళు పోసి మరిగించాలి. నీళ్లు మరిగిన తర్వాత టీ పొడి, అల్లం, ఏలకులు వేయాలి. కావాలనుకుంటే లవంగాలు కూడా వేయవచ్చు. ఈ పదార్థాలన్నీ వేసి మరిగించాలి.టీ పొడి గోధుమ రంగులోకి మారడం ప్రారంభించి, నీరు రంగు మారడం ప్రారంభించినప్పుడు, పాలు చక్కెర వేసి మరిగే వరకు వేచి ఉండండి.ఇప్పుడు, మరొక స్టవ్‌ను వెలిగించి, దానిపై నేరుగా ఒక మట్టి కుండ లేదా ఒక చిన్న మట్టి కుండను వేడి చేయండి. కుండ కొద్దిగా నల్లగా మారిన తర్వాత వేడి కుండను వెండి గిన్నెలో ఉంచండి.

తరువాత, నెమ్మదిగా, టీని అందులో పోయాలి. మీరు ఈ టీని కుండలో పోసినప్పుడు, దాని నుండి పొగ వస్తుంది. అంతే, మీ రుచికరమైన తందూరి టీ రెడీ అయినట్టే . మీరు రుచిని పెంచాలనుకుంటే, మీకు నచ్చితే కొంచెం దాల్చిన చెక్క లేదా ఏలకులు కూడా యాడ్ చేసుకోవచ్చు.

తందూరి టీ తయారుచేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు

బంకమట్టితో తయారు చేసిన గ్లాస్‌లో టీ తాగడం వల్ల జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా, గ్యాస్ అసిడిటీ నుండి ఉపశమనం కలుగుతుంది.

టీ తయారుచేసేటప్పుడు పెయింట్ చేసిన లేదా మెరుస్తున్న మట్టి కుండలను ఉపయోగించవద్దు, ఎందుకంటే ఇవి హానికరం.మట్టి కుండను ఓవెన్‌లో ఉంచి వేడి చేసినప్పుడు అది దాదాపు నల్లగా మారే వరకు వేడి చేయండి. టీ తయారుచేసేటప్పుడు, మీరు పుదీనా, చాక్లెట్ లేదా జెల్లో టీని ప్రయత్నించవచ్చు.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా హార్దిక్, బుమ్రా..

వచ్చే ఏడాది జరగబోయే టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో ఆసియా కప్ సమయంలో తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నవంబర్ 30 నుంచి సౌతాఫ్రికాతో జరిగే వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అతను కేవలం టీ20 ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా వర్క్ లోడ్ తగ్గించుకునే ఉద్దేశంతో ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంది.సెప్టెంబర్‌లో దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 ఫైనల్‌కు ముందు హార్దిక్ పాండ్యా తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం అతను నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ప్లేయింగ్‌కు తిరిగి వచ్చే ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. హార్దిక్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్నందున, ఒకేసారి 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడటం రిస్క్ అవుతుంది. అందుకే టీ20 ప్రపంచ కప్ వరకు బీసీసీఐ మెడికల్ టీమ్, హార్దిక్ ఇద్దరూ కలిసి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లపై మాత్రమే దృష్టి సారించాలని నిర్ణయించుకున్నారు.

ఫాస్ట్ బౌలర్ల వర్క్ లోడ్ నిర్వహించే ప్రణాళికలో భాగంగా, జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీ20 ప్రపంచ కప్ 2026 సన్నాహకాలలో అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది.

గాయం నుంచి కోలుకున్న తర్వాత, హార్దిక్ పాండ్యా ముందుగా బరోడా తరఫున సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత అతను ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లలో పాల్గొంటాడు. 2026లో జరగబోయే టీ20 ప్రపంచ కప్ వరకు 50 ఓవర్ల క్రికెట్‌కు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. వచ్చే ఐపీఎల్ తర్వాతే సీనియర్ ఆటగాళ్లు 2027 వన్డే ప్రపంచ కప్ సైకిల్‌పై దృష్టి పెడతారు.




## టీమిండియాపై తోపు రికార్డు..

న్యూజిలాండ్‌పై షాయ్ హోప్ అద్భుతమైన సెంచరీ చేశాడు. ధోని మాదిరిగా సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేశాడు. హోప్ 66 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే.. హోప్ తన సెంచరీని వెస్టిండీస్ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సాధించాడు. ఇది అతడి వన్డే కెరీర్‌లో 19వ సెంచరీ కాగా.. షాయ్ హోప్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ కారణంగా వెస్టిండీస్ జట్టు 34 ఓవర్లలో 247 పరుగులు చేయగలిగింది.

న్యూజిలాండ్‌పై తొలిసారిగా షాయ్ హోప్ సెంచరీ..

న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు పేలవమైన ఆరంభాన్ని సాధించింది. 40 పరుగులలోపు రెండు వికెట్లు కోల్పోయారు. 86 పరుగులు చేరుకునే సమయానికి సగం జట్టు పెవిలియన్ చేరారు. అయితేనేం షాయ్ హోప్ ఒక ఎండ్‌లో పాతుకుపోయాడు. ఈ క్రమంలోనే కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడటమే కాకుండా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఆ జట్టుపై తన తొలి %ూణ×% సెంచరీని కూడా నమోదు చేశాడు.

వన్డేల్లో 6000 పరుగులు..

షాయ్ హోప్ 69 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 109 పరుగులు చేశాడు. అతను 66 బంతుల్లో తన సెంచరీని చేరుకున్నాడు. ఈ సెంచరీతో హోప్ వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు పూర్తి చేశాడు. అలాగే ఈ ఘటన 142 ఇన్నింగ్స్‌లలో సాధించాడు. వెస్టిండీస్ తరపున వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు సాధించిన రెండవ అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్ షాయ్ హోప్.ధోని సలహా ఆటలో మార్పు..

షాయ్ హోప్ తన ఆటలో మార్పు కోసం ధోని నుంచి కొన్ని సలహాలు అడిగాడు. ధోని ఇచ్చిన టెక్నిక్స్‌తో తన ఆటను పూర్తిగా మార్చుకున్న హోప్.. వరుసగా సెంచరీలతో అదరగొట్టాడు. అలాగే టీమిండియాపై కూడా హోప్‌రఉ మంచి ట్రాక్ రికార్డు ఉందన్నది తెలిసిందే.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com